# బైబిలు బోధించు యుగాంత శాస్త్రం

## (Biblical Eschatology)

### ఉపోద్ఘాతము

"యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు" తేబడు కృప మీదే మనం సంపూర్ణ నిరీక్షణ నిలపాలని అపొస్తలుడైన పేతురు మనకు సలహా ఇచ్చాడు (1 పేతురు 1:13). ఆరవ భాగం పేరు బైబిలు బోధించు యుగాంత శాస్త్రం. మన కోసం తేబడే ఆ కృపయందలి మన విశ్వాసమే ఈ పేరు యొక్క అర్థం. వెబ్‌స్టరు నిఘంటువు ప్రకారం యుగాంత శాస్త్రం అనేది లోకం యొక్క అంతం లేక అంతిమ సంగతులను గూర్చిన నమ్మకం.క్రీస్తు యొక్క రెండవ రాకడ, మృతుల పునరుత్థానం, తీర్పు, నూతన యుగం అనేవి అంతిమ సంగతులు. ఈ యుగాన్ని గూర్చి, రాబోయే యుగాన్ని గూర్చి యేసు మాట్లాడినారు. నిత్యజీవం అనేది రాబోయే యుగానికి సంబంధించినదని కూడా ఆయన చెప్పారు (మత్తయి 12:32; మార్కు 10:30).

ఈ ప్రస్తుత యుగమే కాలం. అయితే, కాలం అనే భావన నిత్యత్వం అనే దానిలో ఏ విధమైన మార్పు తేజాలదు. అంటే, నిత్యత్వం అనేది కాలంతో పాటుగా సమకాలీనంగానే కొనసాగుతుంది. అందుచేత రాబోయే యుగం అనేది కూడా నిజానికి క్రొత్తేమీ కాదు గాని, గతంలో ఉన్నది, ప్రస్తుతం ఉంటున్నది, ఉండబోయేదీ అయినదే నిత్యత్వము. థేయరు వ్రాసిన (Greek- English Lexicon of New Testament Words) నిఘంటువు ప్రకారం "ఎయానియాస్" AIONIOS అనే గ్రీకు పదం నిత్యత్వం లేక శాశ్వతం అని తర్జుమా చేయబడింది. యుగ యుగములు నిలుచునని దాని భావం. తత్ఫలితంగా, నిత్యత్వం అనేది ఏ యుగం తరవాతనైనా, ఏ కాలం తరువాతనైనా నిలిచే వుంటుంది.

దేవునిరాజ్యం శాశ్వతం మరియు దాని పౌరుల జీవపు నాణ్యత కూడా శాశ్వత మైనదే. దేవునిరాజ్యమును గూర్చి వ్యక్తిగతమైన ఒక యుగాంత దృక్పథం కలిగి వుండాలంటే మనం అర్థం చేసుకోవలసిన విషయం ఒకటుంది. అదేమంటే, దేవుని రాజ్యం కాలంలో ఆరంభం కావటంగానీ, భూమి నుండి రావటంగానీ జరగలేదు. ప్రారంభంగానీ, ముగింపుగానీ లేనిదానిగానే మనం దేవుని రాజ్యాన్ని గూర్చి ఆలోచన చేయాలి. శాశత్వం అనే మాటకు సరియైన నిర్వచనం అదే. లోకం యొక్క ఆది అంతాలు కాలంలోనే. అందుచేత, దేవుని రాజ్యం పరలోకములో ప్రారంభమయినదే కాని భూ సంబంధమైనది కాదు. ఇశ్రాయేలు జనాంగం మానవ విశేషకమైన దేవుని రాజ్యముగా వుండిన సమయాన్ని గూర్చి రాజైన దావీదు మాట్లాడినాడు. అయినప్పటికినీ, దేవుని రాజ్యం ఎల్లప్పుడూ పరలోకంలో వుండియున్న దానిగానే అతడు ఆలోచన చేసినట్లుగా ఈ క్రింది కీర్తనల నుండి మనం చూడగలం.

> *యెహోవా శాశ్వతముగా సింహాసనాసీనుడై యున్నాడు న్యాయము తీర్చుటకు ఆయన తన సింహాసనమును స్థాపించి యున్నాడు.* కీర్తనలు 9:7
>
> *యెహోవా నిరంతరము రాజై యున్నాడు.* కీర్తనలు 10:16
>
> *యెహోవా తన పరిశుద్ధాలయములో ఉన్నాడు యెహోవా సింహాసనము ఆకాశ మందున్నది.* కీర్తనలు 11:4
>
> *రాజ్యము యెహోవాదే అన్యజనులలో ఏలువాడు ఆయనే.* కీర్తనలు 22:28
>
> *మహిమగల యీ రాజు ఎవడు? సైన్యముల కధిపతియగు యెహోవాయే. ఆయనే యీ మహిమగల రాజు.* కీర్తనలు 24:10
>
> *యెహోవా ప్రళయజలముల మీద ఆసీనుడాయెను యెహోవా నిత్యము రాజుగా ఆసీనుడైయున్నాడు.* కీర్తనలు 29:10
>
> *నీ రాజ్యము శాశ్వతరాజ్యము నీ రాజ్యపరిపాలన తరతరములు నిలుచును.* కీర్తనలు 145: 13

లోకాన్ని, మానవాళిని దేవుడు సృజించక పూర్వమే దేవుని రాజ్యం పరలోకములో ఉనికిలో వుందని ఆలోచించటం దేవుని రాజ్యానికి సంబంధించిన సరియైన దృక్పథం అవుతుంది. దేవుడు రాజుగా ఉండినాడు మరియు ఆయన రాజ్యం యొక్క జీవపు నాణ్యత యేసుక్రీస్తు ద్వారా మనకు బయలుపరచబడినది. శాశ్వతమైనవి మార్పు చెందవు. అందుచేత, విశ్వాసులైన క్రైస్తవులుగా జీవిస్తున్న మనం ఇంతకు మునుపు ఉండిన దానికే చేర్చబడతామని మనలను గూర్చి మనం ఆలోచన చేయగలం. దేవుని రాజ్యానికి మనం చేర్చబడి, దేవుని కుమారులుగా పరలోక సంబంధమైన జీవంలో పాలివారమౌతామనేది మన నిరీక్షణ. క్రైస్తవుని గూర్చియు, దేవుని రాజ్యమును గూర్చియు అపోస్తలుడైన పౌలు, వర్తమాన యుగాంత దృక్పథాలు ఈ క్రింది లేఖనాల్లో తెలియజేస్తున్నాడు.

> *మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమయెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను. దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరి చూచుచు కనిపెట్టుచున్నది. ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణకలదై, స్వేచ్ఛగా కాక దానిని లోపరచినవాని మూలముగా వ్యర్థపరచబడెను. సృష్టి యావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవవేదనపడుచునున్నదని యెరుగుదుము. అంతే కాదు, ఆత్మ యొక్క ప్రథమ ఫలముల నొందిన మనము కూడా దత్తపుత్రత్వము కొరకు, అనగా మన దేహము యొక్క విమోచనముకొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము. ఏలయనగా మనము నిరీక్షణ కలిగిన వారమై రక్షింపబడితిమి. నిరీక్షింపబడునది కనబడునప్పుడు, నిరీక్షణతో పని యుండదు తాను చూచుచున్న దానికొరకు ఎవడు నిరీక్షించును? మనము చూడనిదాని కొరకు నిరీక్షించిన యెడల ఓపికతో దానికొరకు కనిపెట్టుదుము.* రోమా. 8:18-25

మానవాళిని దేవుడు రూపొందించిన నమూనా మనలను సృష్టించటంలోని ఆయన ఉద్దేశానికి అనుగుణంగానే వుందని దేవుని రాజ్యానికి సంబంధించిన ఈ పాఠ్యక్రమంలో మొదటి భాగంలో నేర్చుకున్నాం. తన యొక్క నిత్య రాజ్యంలో దేవునికుమారులుగా మహిమాన్వితమైన పాత్రను మనం కలిగి ఉండాలనే ఉద్దేశంతోనే దేవుడు మనలను సృష్టించాడు. అందుచేత, ఆ మహిమ కోసమైన బలమైన అవసరం తోనే దేవుడు మనల్ని సృష్టించటం జరిగింది. పైన తెలుపబడిన లేఖనాలలో పౌలు మహిమ కోసమైన మన సహజ అవసరాన్ని సంతృప్తి పరుచుకొనుటకు మనం కలిగివున్న లక్ష్యాన్ని నిర్వచించాడు. అయితే, అతడు దానిని "నిరీక్షణతో" ముడిపెట్టాడు అవసరాలు/లక్ష్యాలు అనువాటికి సంబంధించిన మన అన్వేషణలు కొన్ని, మన శీలం కోసం బలాన్ని ఉత్పత్తి చేస్తాయి. అయితే, అది ఎప్పుడో తెలుసా? మన లక్ష్యం సాధింపబడు తుందనీ, మన అవసరం తీర్చబడుతుందనీ మనం నిరీక్షణ కలిగివుండి నప్పుడు మాత్రమే. ఈ లోకం నాశనానికి లోనైవుంది. కావున, భద్రత, మహిమ అనే మన అవసరాలకు కావలసిన సంతృప్తిని వెదకటం పౌలు మాట్లాడుచున్న నిరీక్షణ యందలి మన విశ్వాసము ద్వారానే జరగాలి. ఆహారం, వస్త్రాలు మరియు నివాసం అనే అవసరాలు ఇప్పుడే తీర్చబడాలి "దేవుని రాజ్యాన్ని, నీతిని మనం మొదటవెదికిన యెడల" ఈ అవసరాలు తీర్చబడతాయని యేసు వాగ్దానం చేశారు" (మత్తయి 6:33). భద్రత మరియు మహిమ అనువాటి కోసమైన మన నిరీక్షణ భౌతిక మరణం, మృతుల పునరుత్థానం మరియు తీర్పు అనువాటి ద్వారా ఎట్లు వాస్తవం కాగలదో దేవుని రాజ్యము అనే అంశముపై వ్రాయబడిన పాఠ్య క్రమంలోని ఈ చివరి భాగంలో మనం నేర్చుకోబోతున్నాం.

"స్వేచ్ఛగా కాక దానిని లోబరిచినవాని మూలముగా" సృష్టి ఎందుకు నాశనానికి లోనయిందో రెండవ భాగంలో మనం ముందుగానే నేర్చుకొన్నాము. భౌతిక శరీరములతో ఉండగానే మంచిచెడ్డల తెలివిని పొందిన మానవులు దురాశకు లోనగు స్వభావం కలిగివున్నారని కూడా మనం కనుగొన్నాము (రోమా 13:14). పాపం, మరణం అనేవి మన క్షేమాన్ని నాశనం చేసే శక్తులు అయ్యాయి. భౌతిక మరణం, పునరుత్థానం, తీర్పు మరియు మనం పొందబోయే స్వాస్థ్యం అనేవి విశ్వాసులైన క్రైస్తవుల కోసం ఈ సమస్యలన్నింటినీ ఎలా పరిష్కరిస్తాయో ఆరవభాగంలో చూస్తాము. అదేరీతిగా, దేవుని సంకల్పాన్ని అంగీకరించనివారి అంతిమ నాశనం ఎలాఉంటుందో కూడా చూస్తాము.

తన రాజ్యంలో కుమారులను కలిగి వుండటానికి దేవుడు ఒక పథకాన్ని ఎలా క్రియా రూపంలో పెట్టినాడో, ఆయన మనల్ని నివసింపచేసిన దేహం అనే గుడారానికి అనుగుణంగా లోకాన్ని ఆయన ఏవిధంగా సృష్టించినాడో మూడవ భాగంలో మనం నేర్చుకొన్నాం. మానవుని యొక్క విశ్వాస బలం అనుమతించిన అత్యంత ఉన్నతమైన ఆత్మీయ స్థాయిని దేవుడు మానవ విశేషకమైన తన రాజ్యం కోసం కొనసాగించటం జరిగిందని కూడా మనం నేర్చుకొన్నాము. భూమిపై దేవుని ప్రజలయందు దేవునికి పూర్తిగా అనభ్యంతరకరమైన ఏకైక గుణము విశ్వాసమే. ఇశ్రాయేలు జనాంగము ద్వారా భూమిపై తన రాజ్యాన్ని కొనసాగించటం కోసం విశ్వాసియైన అబ్రాహాము యొక్క సంతానాన్ని వినియోగించుకోవటానికి దేవుడు అబ్రాహాముకు ఎట్లు బహుమానములు అనుగ్రహించెనో కూడా చూచినాము. విశ్వాస విధానం వలని నీతి లేకుండానే మనం పూర్తిగా దేవునికి అంగీకారయోగ్యులం కావటానికి తీర్పులో మనం పొందబోయే బహుమానాలు మనల్ని యోగ్యులుగా ఎలా చేస్తాయో ఆరవభాగంలో మనం చూస్తాము. మనల్ని కలిగివుండిన దేవునిరాజ్యాన్ని పరలోకసంబంధమైనట్టియు, ఆత్మ సంబంధమై నట్టియునైన స్థాయిలో వివరించుకుంటాము. మానవాళి కోసం చిట్టచివరదీ, అత్యంత ఉన్నతమైనదీ అయిన స్థాయి పరలోకమే. నాలుగవ భాగంలో ప్రవచనాలను పరి శోధించి వాటి నెరవేర్పును చూసాము. పరలోకమందూ భూలోకమందూ దేవునిరాజ్యాన్ని పాలించే దైవికరాజుగా యేసును ఈ ప్రవచనాలు మనకు అనుగ్రహించాయి. యేసును మనకు పాపపరిహారార్థబలిగా, ప్రధానయాజకునిగా చేయటానికి ఇశ్రాయేలీయులు ఎట్లు సహకరించినారో కూడా ఈ భాగంలోనే చూచినాము.

ఐదవ భాగంలో "క్రీస్తునందలి" ప్రతి ఆశీర్వాదాన్ని గూర్చి మనం చదువుకొని, లోక వాతావరణానికి భిన్న మైనదీ, ఓ ప్రత్యేకమైనదీ అయిన ఆరోగ్యకరమైన పరిపూర్ణ మానసిక వాతావరణాన్ని ఈ ఆశీర్వాదాలు ఎలా రూపొందిస్తాయో నేర్చుకొన్నాము. ఈ వాతావరణంలో క్రైస్తవులు పరిశుద్ధపరచబడగలరు. లేదా, దేవుని రాజ్యంలోని జీవన విధానంలోనికి సాంఘీకీకరణం చెందగలరు. యేసు వంటి శీలాన్నీ, వ్యక్తిత్వాన్నీ మనం పెంపొందించుకోగలిగి, లోకంలో వుండిన సాతాను రాజ్యంలో జీవిస్తున్న వారిని యేసు రాజ్యంలోకి తీసుకొనిరాగలం.

తన రాజ్యం కోసం అనేక మంది కుమారులను కలిగి వుండటానికి భూమిపై దేవుడు జరిగించుచున్న తన కార్యక్రమాన్ని ఆయన "ముగించుకొనే" సమయం ఒకటి ఆసన్నం అవుతుందని ఆరవ భాగంలో చూస్తాము. సమర్పణతో కూడిన మన సేవకు లభించే బహుమానం దేవునిరాజ్యం మరియు నిత్య జీవం అనే మన స్వాస్థ్యం ఎలా కాబోతుందో మనం నేర్చు కుంటాము. ఈ క్రింది లేఖనంలో అపొస్తలుడైన పేతురు చెప్పిన సంగతి ఏదో దానిని అర్థం చేసుకుందాం..

> *తన నిత్య మహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వ కృపానిధియగు దేవుడు, కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట, తానే మిమ్మును పూర్ణులనుగా చేసి స్థిరపరచి బలపరచును.*
>
> *1 పేతురు 5:10*